ప్రజాశక్తి

బుధవారం 12 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

భూముల రీసర్వేలో..

లోపాలు ఉండకూడదు

- రీసర్వేను పరిశీలించిన కలెక్టర్ తమీమ్అన్సారియా

తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

భూముల రీసర్వేలో లోపాలు ఉండకూడదని కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె సంతనూతలపాడు మండలంలోని ఎం.వేములపాడు గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. ఈ గ్రామంలో 400కు పైగా ఎకరాలను సర్వే చేశామని, విలేజ్ బౌండరీ కూడా సర్వే చేశామని, ప్రభుత్వ భూముల సర్వే 50 శాతం పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.... ఎంతమంది రైతులకు సంబంధించిన భూములను ఈ రోజు సర్వే చేశారు?.. ఎన్ని టీములు ఫీల్డ్ విజిట్లో ఉన్నాయి?... అని అధికారులను అడిగారు. ఏడుగురు రైతులకు సంబంధించిన 30 ఎకరాలను సర్వే చేశామని అధికారులు చెప్పారు. దీంతో ఆర్డీవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న ద్వారా ఇద్దరు రైతులకు ఫోన్ చేయించారు. ఎన్ని రోజుల ముందుగా సర్వేకు సంబంధించిన నోటీసులు ఇచ్చారు? మీ సమక్షంలోనే భూములను సర్వే చేశారా? అని ఆర్డీవో ద్వారా ఆరా తీశారు. 5 టీములకు గానూ ఒక్క టీము మాత్రమే ఫీల్డ్ లో ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్... మిగిలిన నాలుగు టీములకు షోకాజు నోటీసులు ▶ 3లో

ఎన్నికల హామీల అమలు..

నత్త నడకే.!

- 6లో ఒకటి మాత్రమే అమలు..
- ఐదు హామీల కోసం ప్రజల ఎదురుచూపులు
- మార్కాపురం జిల్లా, 'వెలిగొండ'పై కాలయాపన
- కూటమి పాలనకు 8 నెలలు..



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటితో సరిగ్గా ఎనిమిది నెలలు. చంద్రబాబు సిఎంగా బాధ్యతలు చేపట్టడానికి ముందు జరిగిన ఎన్నికల్లో ఆయన అనేక హామీలు ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పేరుతో ఆరు పథకాలను ప్రకటించారు. ఊరూవాడా వాటిని జనంలోకి తీసుకుపోయారు. కూటమి అభ్యర్థులూ వీటిని ప్రచారం చేసుకొని ఓట్లు రాబట్టుకున్నారు. అయితే పాలన మొదలై తొలి ఏడాది మూడొంతులు ముగిసింది. ఎన్నికల మేనిఫెస్టోలోని ఒక్క హామీ మాత్రమే అమలు చేశారు. మిగతా ఐదు హామీలు ఇంకా మొదలుకాలేదు. పథకాలు అమలు చేయలేమని సిఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నారు. డబ్బులు లేవంటూ కాలయాపన చేస్తున్నారు. మరోవైపు జిల్లాలో ఇచ్చిన హామీలు కూడా ఒక్కటీ ఆచరణలోకి రాలేదు. పాలనలో పెద్దఎత్తున మార్పులు ఏమీ లేవు. వృద్ధులకు ఇచ్చే పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. అన్నా క్యాంటీన్లు తెరిచారు. ఉచిత ఇసుక పేరుకే తప్ప ఆచరణలో దాని తీరు వేరుగా ఉంది. కొత్త మద్యం పాలసీ తెచ్చి మద్యం దుకాణాల్లో నాణ్యమైన మద్యం అమ్ముతున్నామని చెబుతున్నారు. దీని వల్ల మద్యం అమ్మకాలు పెరిగాయి. పేదల జేబులకు తొందరగా చిల్లు పడుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగిన కొద్దిపాటి పనులు ఇవే. పైగా విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు పడ్డాయి. ఎన్నికల్లో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు స్మార్ట్‌మీటర్లను పగలగొట్టిన తెలుగుదేశం నేతలు ఇప్పుడు వాటినే బిగిస్తున్నారు. అనేక ఆకాంక్షలతో ప్రజలు అధికార మార్పిడిని కోరారు. వారి ఆకాంక్షలకు తగ్గట్టుగా పాలన వేగంగా లేదంటున్నారు. దీపావళి నుంచి ఏడాదికి మూడు సిలిండర్ల పథకం ఒక్కటే ఆచరణలోక వచ్చింది. జిల్లాలో 4.25 లక్షల మంది వినియోగదారులుంటే వారిలో 3.50 లక్షల మంది అర్హులుగా గుర్తించారు. వివిధ కారణాలతో చాలా మందికి ఖాతాల్లో డబ్బులు పడటం లేదు. ఐటి కడుతున్నారనే ▶ 3లో

రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- ఎస్పీ దామోదర్
- పోలీస్ పెట్రోల్ బంక్, డీఎస్పీ కార్యాలయంలో తనిఖీ

కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలంని ఎస్పి ఏఆర్. దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఒంగోలు, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఉన్న పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను ఎస్పీ ఏఆర్.దామోదర్ మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ పెట్రోల్ బంక్ చుట్టూ ప్రదేశాన్ని, బంక్ నిర్వహణ మరియు సిబ్బంది పని తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ వాహనాలకు నిత్యం వినియోగించే డీజిల్,పెట్రోల్ నిర్వహణకు సంబంధించి అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పెట్రోల్ బంక్‌లో సి.సి. టి.వి.కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒంగోలు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పాత పోలీస్ క్వార్టర్స్, ▶ 3లో

కోళ్ల మరణాలపై

ముందుజాగ్రత్త చర్యలు తప్పనిసరి

- చనిపోయిన పక్షులను ముట్టుకోవద్దు..
- పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కె.బేబీరాణి

కోళ్ల ఫారం యజమానులకు సూచనలిస్తున్న జేడీ బేబీరాణి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కోళ్ల మరణాలపై ముందు జాగ్రత్త చర్యలు తప్పని సరిగా పాటించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె.బేబీరాణి సూచించారు. ప్రజల ఆరోగ్యం, పశుసంవర్ధక రంగ పరిరక్షణ దష్ట్యా ఇటీవలి కాలంలో గోదావరి జిల్లాలలోని ప్రాంతాల్లో కోళ్లలో అనుకోని మరణాలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలకు పలు ముందు జాగ్రత్త చర్యలను సూచించారు. పక్షుల అసహజ మరణాలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సందేహాస్పదంగా చనిపోయిన పక్షులను ముట్టుకోకూడదు లేదా వాటిని తినకూడదన్నారు. ఫౌల్ట్రీ ఫారమ్‌ల వద్ద పరిశుభ్రత కాపాడుకోవాలన్నారు. వ్యాధి సోకినట్టుగా అనుమానమైన పక్షులను వేరుచేయాలని, తగిన పరీక్షలు చేయించాలని చెప్పారు. పక్షుల చెత్త, విసర్జనలను సురక్షితంగా నాశనం చేయాలన్నారు. పౌల్ట్రీ ఫారమ్‌లో పనిచేసేవారు చేతులు సబ్బుతో కడుక్కోవడం, ముఖానికి మాస్క్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సలహా తీసుకొని అవసరమైన టీకాలు వేయించాలన్నారు. అస్వస్థత, జ్వరం, శ్వాస సమస్యలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, పై సూచనలను పాటించడం ద్వారా వ్యాధులను ▶ 3లో

గురువే మార్గం... మార్గమే గురువు

ఆటలు నేర్పిన గురువు కు అశ్రుతాంజలి

కీ॥శే॥ బండి కోటేశ్వర రావు గారు B.A., M.P.Ed.,
ఫిజికల్ డైరెక్టర్ (రిటైర్డ్)
జననం : 22-02-1945 మరణం : 31-01-2025

మా జీవితాలలో మీరు వెలిగించిన వెలుగులు,
మరికొందరి జీవితాలలో వెలిగించడానికి
మీరు చూపిన మార్గాలలో పయనిస్తూ...

మీ... శిష్య బృందం

వై. మోహన్ రావు, P.E.T, జవహర్ నవోదయ, మెదక్ జిల్లా
వి. విజయలక్ష్మి, P.E.T, జవహర్ నవోదయ, విజయనగరం జిల్లా
పి. వెంకటేశ్వర్లు, P.E.T, సెయింట్ జెవియర్స్, ఒంగోలు
జి. మాలకొండయ్య, SA(PE), Z.P.H.S కొత్తపల్లి
పి. శ్రీనివాసరావు, SA(PE), Z.P.H.S (Boys) కందుకూరు
యం. రాజ్యలక్ష్మి, SA(PE), Z.P.H.S (Girls) కందుకూరు
యన్.టి. ప్రసాద్, SA(PE), Z.P.H.S జరుగుమల్లి
కె. జీవన్ కుమార్, H.M(FAC), Z.P.H.S రామయపట్నం
ఎ. కోటేశ్వరమ్మ, SA(PE), Z.P.H.S (Girls) వేటపాలెం
టి. రమణయ్య, SA(PE), Z.P.H.S తిప్పాయపాలెం
యన్. చంద్రశేఖర్, SA(PE), Z.P.H.S వెన్నూరు
యన్. కోటేశ్వరరావు, SA(PE), Z.P.H.S కామేపల్లి
డి. బలరామ్, SA(PE), Z.P.H.S మురుగమ్మి
వి. వెంకట్రావు, SA(PE), Z.P.H.S బొట్లేపల్లి
ఆర్. విజయ కుమారి, P.E.T, G.R.S.H.H ఒంగోలు
యన్. శ్రీదేవి, SA(PE), Z.P.H.S దూపాడు
యస్.డి. జంషీర్ అబ్దుల్, SA(PE), G.H.S సింగరాయకొండ

ఏడుగుండ్లపాడులో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలిస్తున్న డిఎంహెచ్‌వో

సిబ్బందికి సహకరించాలి

డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ముద్దిపాడు

గ్రామాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయు సిబ్బందికి ప్రజలు సహకరించాలని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ టి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని బసవన్నపాలెం, ఏడుగుండ్లపాడు ఆరోగ్య కేంద్రాలలో అమలవుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిడి 3.0లో భాగంగా సమగ్ర ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలను ఇంటి వద్ద చేస్తారన్నారు. ప్రజలు సందేహించకుండా, ఆలస్యం చేయకుండా ముందస్తు క్యాన్సర్ పరీక్షలను ఇంటి వద్దనే చేయించుకొని క్యాన్సర్‌పై విజయం సాధించాలని అన్నారు. గృహ సందర్శనలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. నోడల్ అధికారి డాక్టర్ శ్యామల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రతిరోజూ 25 నుంచి 30 కుటుంబాలు లేదా 60 మందికి రెండు బృందాలు కలిపి పరీక్షలను చేయాలన్నారు. అనుమానిత కేసులను వైద్యాధికారికి రిఫర్ చేయాలని, ఆ కేసులను జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన క్యాన్సర్ విభాగంలో తుది పరీక్షల కోసం ఆశాల ద్వారా పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ సురేష్, ఎన్‌సిడి కన్సల్టెంట్ రాజ్ కిరణ్, ఎన్‌సిడి డాక్టర్ భగీరథి, నోడల్ అధికారి డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఆనంద్ మోహన్, హెల్త్‌సూపర్‌వైజర్ బాలకోటయ్య ఉన్నారు.

విలేజ్ క్లినిక్‌లో గర్భిణులకు భోజన ఏర్పాట్లు

ప్రజాశక్తి-కొత్తపట్నం

అన్నం వడ్డిస్తున్న దృశ్యం

కొత్తపట్నం పిహెచ్‌సిలో వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు మంగళ వారం పల్లెపాలెం గ్రామానికి చెందిన ఆశారావు భోజన వసతి కల్పించారని మెడికల్ ఆఫీసర్ వైష్ణవి తెలిపా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన గర్భిణు లకు పీఎంఎస్ఎంఏ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందు లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు వెల్లడించారు. చిన్న వయసులో బాలికలకు వివాహాలు జరగకుండా చూడాలని, పోషకాహా ర లోపం ఉన్న గర్భిణులు రక్త పరీక్షలు చేసుకో వాలని సూచించారు. మొత్తం 60 మంది గర్భిణులు పరీక్షలు చేయించుకున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, డాక్టర్ రమ్య దీపిక, మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎం, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయము, బాపట్ల

ఆర్.సి.నం. 121/2025-D4 **షార్ట్ టెండరు ప్రకటన** తేది 11-02-2025

కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ నిమిత్తము గుంటూరు జిల్లాకు అవసరమైన పోలింగ్ సామగ్రిని బాపట్ల జిల్లా కలెక్టరు వారి కార్యాలయమునకు స్వంత ఖర్చులతో సరఫరా చేయుటకు గాను ఆసక్తిగల సరఫరాదారుల నుండి షార్ట్ టెండర్స్ ఈ దిగువ తెలిపిన ప్రకారము ఆహ్వానించడమైనది.

1) టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.500/-లు
2) టెండరు ధరావత్తు రూ.15,000/-లు
3) టెండర్ షెడ్యూల్ పొందుటకు చివరి తేది 15-02-2025 ఉదయము గం.11.00 ల వరకు
4) టెండర్ షెడ్యూల్ దాఖలు చేయుటకు చివరి తేది 15-02-2025 మధ్యాహ్నం గం.12.00 ల వరకు
5) టెండర్ షెడ్యూల్ తెరువబడు తేది. 15-02-2025 మధ్యాహ్నం గం.2.00లకు, శ్రీయుత జాయింట్ కలెక్టరు వారి కార్యాలయము, బాపట్ల నందు

టెండరు ప్రక్రియ పై అంతిమ అధికారము కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి, గుంటూరు వారికి కలదు. ఏ కారణము తెలుపకనే టెండర్స్‌ను తిరస్కరించుటకు / రద్దు పరచుటకు వారికి పూర్తి అధికారము కలదు. టెండర్ షరతులు / షెడ్యూల్ కొరకు కార్యాలయపు పని దినములలో సంబంధిత సహాయకుల వారిని సంప్రదించగలరు.

సం/- కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి, బాపట్ల

ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, K బిట్రగుంట గ్రామ కాపురస్తులు **వల్లూరు క్రిష్ణ**, తండ్రి **శ్రీనివాసులు** నాకిచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు యొక్క **ఒరిజినల్ పాస్ పోర్టు, నెం.K7631667, K**.బిట్రగుంట గ్రామంలో పోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

తేది: **11.02.2025**

బక్కముంతల వెంకటేశ్వర్లు
అడ్వకేట్ & నోటరి, సింగరాయకొండ.
ఫోన్: **9948140815**

వేలం ప్రకటన

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
FDP No:301/2010 IN OS. No:49/2009.
IA No:217/2024

కొడిమెల నరసమ్మ మరియు ఒకరు ...పిటీషనర్స్/ వాదులు

వర్సెస్

కొడిమెల భాగ్యం మరియు ఇతరులు ...రెస్పాండెంట్సు/ ప్రతివాదులు

పై నెంబరు లోని ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలం వేయుటకు గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దరిశి వారు నన్ను అడ్వకేట్/ కమిషనర్‌గా నియమించి యున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా పిటీషన్ షెడ్యూల్ ఆస్తిని తేది :28-02-2025 ఉదయం గం.11.00 లకు రాజంపల్లి గ్రామంలోని పిటీషన్ షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలంలో పాల్గొన దలచిన వారు తేదీ: 28-02-2025 ఉదయం గం.11.00 లకు పిటిషన్ షెడ్యూల్ ఆస్తి వద్దకు హాజరై బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా యావన్మంది ప్రజానీకానికి ఈ వేలం ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, దరిశి మండలం, రాజంపల్లి గ్రామం, సర్వే నెం:273/1, విస్తీర్ణం పూరా య.0.10 సెంట్లలో య.0.07 1/2 సెంట్లు గల ఖాళీ స్థలము మరియు ఇల్లు డోర్ నెం: 3-114ఏ మూడు షాపింగ్ రూమ్స్ హద్దులు:-

తూర్పు: పొదిలి రోడ్డు.
దక్షిణం: కొడిమెల భాగ్యం.
పడమర: గుర్రం నాగయ్య గారి ఇల్లు.
ఉత్తరం: వర్ల పిచ్చయ్య గారి ఇల్లు.

మార్కెట్ విలువ
దరిశి రిజిస్ట్రర్ ఆఫీస్ ప్రకారం :- **రూ.14,87,840/-**
అమీనా విలువ :- **రూ.85,00,000/-**
ప్రదేశం: పొదిలి
తేదీ:11.02.2025

ఇట్లు
ఎస్. ఎం. బాషా,
అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :99494 35269.

CHANGE OF NAME

I, **THATIKONDA VENKATA RATHNA KUMAR**, aged 41 years S/o. **THATIKONDA SRIRAMULU**, Hindu, D.No.1-108(4/2), Store Bazaar, Near Thirupathamma Temple, Gopal Nagar, 3rd Line, ONGOLE, Prakasam District, Andhra Pradesh., In my passport No G4472420, my father's name was wrongly mentioned as **SREE RAMULU THATIKONDA** instead of **THATIKONDA SRIRAMULU** as per affidavit dated 25-01-2025 before public Notary, Ongole.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సివిల్ జడ్జి సీనియర్ డివిజన్)
I. A No: 879/2024
IN
O. S. No: 35/2009

Between:

కట్టా రామ కోటమ్మ (డైడ్) L.R.S కట్టా వెంకట కృష్ణారావు మరియు ఇతరులు ..పిటీషనర్లు /వాదులు

Vs

చింతకాయల రామకోటయ్య (డైడ్)
L. R. S చింతకాయల రత్తమ్మ వగైరాలు ... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు / ప్రపోజ్డ్ రెస్పాండెంట్లు 19 మరియు 20

నోటీసు

1. పులగల నాగభూషణరావు S/o జానకయ్య - (19 వ రెస్పాండెంటు)
2. పులగల లక్ష్మీ D/o జానకయ్య గృహిణి - (20 వ రెస్పాండెంటు)

రెస్పాండెంట్లు 19 మరియు 20 R/o ఎన్టీఆర్ నగర్, అద్దంకి టౌన్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C)

పై నంబరు దావాను వాదులు దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదిగా చూపబడిన పులగల సీతారావమ్మ (17వ ప్రతివాది) దావా పెండింగులో ఉండగా చనిపోయినందున ఆమెకు కుమారుడు కుమార్తె / వారసులైన మిమ్ములను I.A.No 879/ 2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 R/w సెక్షన్ 151 ఆఫ్ సిపిసి ప్రకారం చనిపోయిన 17వ ప్రతివాదికి వారసులుగా / ప్రపోజ్డ్ రెస్పాండెంట్లు 19 మరియు 20 నంబర్లుగా చేర్చమని కోరుచూ దాఖలు కాబడిన ఈ పిటిషన్ లో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయమన్నదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది: 28-2-2025 ఉదయం 10.30 ని॥లకు వాయిదా వేసి యున్నందున పై కోర్టు వారు ఎదుట మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో//

అద్దంకి
తేది :11.2.2025

ఇట్లు
P. రమేష్
పిటిషనర్లు/ వాదులు తరపు అడ్వకేట్, అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ నెంబర్ : 9948788290

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. NO 563 OF 2024
O.S NO. 32 OF 2016

బిట్వీన్ : -

అలుగోలు లక్ష్మీ రాజ్యం, వగైరా ...పిటీషనర్స్ / వాదులు

V/s

అలుగోలు బెన్నయాచారి (died) వగైరా ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To

7వ రెస్పాండెంట్ :- అలుగోలు శ్రీ అజయ్ S/o. లేట్ బెన్నయాచారి, R.R రోడ్డు, చీరాల, చీరాల మండలం.

పై నెంబరు దావాలో చనిపోయిన ఒకటవ ప్రతివాదికి వారసునిగా మిమ్ముల్ని 7వ ప్రతివాదిగా దావాలో చేర్చమని పై నంబరు పిటిషనును పిటిషనర్స్ దాఖలు చేసినారు. సదరు పిటీషనులో మీకు నోటీసు జారీ నిమిత్తం ది. 20-2-2025 వ తేదీకి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10:30 నిముషములకు మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
పులెల్ల హరిబాబు బి.ఏ., ఎల్ ఎల్.బి., అడ్వకేటు, కొత్తపేట, చీరాల -523 157.
సెల్:9948320308

NAME AND DATE OF BIRTH CHANGED

Ganji Ramaiah father of no. 2616293k rank L/NK **GANJI KASI REDDY** residing at village malyavanthunipadu, **Markapur** (mandalam) prakasam(DT) Ap pin 523332. have changed my name and date of birth from **Ganji Ramaiah** to **Ganji rami reddy** and birth changed **04-05-1960** To **01-01-1956** respectively vide affidavit no Au210414 date 06-01-2025.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం: 575/2024
ఇన్
ఓ.ఎస్. నెం: 26/2023

బిట్వీన్:

చెప్పల్లి లక్ష్మీదేవి ...పిటీషనర్/వాది

వర్సెస్

దొడ్డా పార్వతి మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

1. దొడ్డా శ్రీకాంత్‌రెడ్డి, తండ్రి: సాంబశివారెడ్డి (లేట్) హిందూ, వయసు: 38 సం॥, డోర్ నెం: 1-205-జె-24, ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా ...ఆర్1/డి2.
2. దొడ్డా భవాని ప్రసాద్, తండ్రి: సాంబశివారెడ్డి (లేట్) హిందూ, వయసు: 34 సం॥, డోర్ నెం: 1-205-జె-24, ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా ...ఆర్2/డి4.
3. దొడ్డా రామిరెడ్డి, తండ్రి: సాంబశివారెడ్డి (లేట్) హిందూ, వయసు: 32 సం॥, డోర్ నెం: 1-205-జె-24, ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా ...ఆర్3/డి5
4. దొడ్డా మహేష్‌రెడ్డి, తండ్రి: సాంబశివారెడ్డి (లేట్) హిందూ, వయసు: 32 సం॥, డోర్ నెం: 1-205-జె-24, ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా ...ఆర్4/డి6.
5. దొడ్డా నాగమోహన్‌రెడ్డి, తండ్రి: సుబ్బారెడ్డి డోర్ నెం: 2-124-బి, దొడ్డా వారి వీధి, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా ...ఆర్5/డి9.

పైన తెలుపబడిన పిటీషనర్ పై దావాలో రెస్పాండెంట్లపై నోటీసు నిమిత్తం పిటీషన్ దాఖలు చేసియున్నారు. కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనకుండా నిరాకరించినారు. కావున పైన పేర్కొన్న పిటీషన్‌లో రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తం తేదీ: 20/02/2025న వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట రెస్పాండెంట్లు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తమ మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. రెస్పాండెంట్లు హాజరు కాని పక్షంలో కోర్టు వారు పిటిషను పరోక్షంగా విచారించి ఉత్తర్వులు జారీ చేయుదురు.

(కోర్టు వారి అనుమతితో)

కోర్టు వాయిదా: 20/02/2025

డి. చిన్న హనుమా నాయక్
పిటీషనర్ తరపు న్యాయవాది
మార్కాపురం.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP.No : 12/2020 in OS.No 283/2018

అంబారపు జిజియాబాయి ...డి.హెచ్.ఆర్

V/s

కాటంరెడ్డి నాగేశ్వర రెడ్డి ...జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి లో ఆస్తి కొరకు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్ యొక్క ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ది: 21.02.2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు వాయిదా రోజున ఉదయం గంటల 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడు కొనవచ్చును కోర్టు వారి షరతులకు లోబడి పాట జరుగును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా కంభం సబ్ డిస్టిక్ రిజిస్ట్రేషన్ ఔరంగాబాద్ విలేజ్ కంభం మండలం సర్వేనెంబర్ 521/1 Ac. 1.0125 Cents.

హద్దులు

తూర్పు : కామినిపాటి ఉమామహేశ్వరరావు
పడమర : యరదేశి వెంకటేశ్వర్లు కుప్పల సుబ్బమ్మ
ఉత్తరం : జెట్టి బాలరాజు
దక్షిణం : కాటంరెడ్డి నాగేంద్ర రెడ్డి

డి.హెచ్.ఆర్ విలువ : 300,000/-
అమ్మిన విలువ : 500,000/-
వేలం వాయిదా : 21.02.2025
ఫర్దర్ హియరింగ్ : 07.03.2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు
సయ్యద్ రుక్సానా అజ్మీన్,
Msc, BEd, LLB,
న్యాయవాది,
మార్కాపురం, ప్రకాశం జిల్లా,
సెల్ నెంబర్ : 9493408991.

దావా సమను

(సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 మరియు 5)
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 601/2024

మొఘల్ కరిముల్లా ...ప్లెంటిఫ్

వర్సెస్

షేక్ గౌషియా ...డిఫెండెంట్

టు,

షేక్ గౌషియా, భర్త: మహమ్మద్ రెహమాన్, వయసు: 35 సం॥, నివాసం: డోర్ నెం: 2-09, పోస్టాఫీసు బజారు, హజరత్ గూడెం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం, అనగా దావా ప్రామిసరీ నోటు బాకీని గూర్చి నీ పైన పై కోర్టులో, పై నెంబరున దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై నీకు పలు పర్యాయములు దావా సమన్సు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా తేదీ: 12-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గాని హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొన వలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 12-03-2025
గిద్దలూరు

కె.గురవయ్య
అడ్వకేట్, మార్కాపురం
దూదేకుల సిద్దయ్య,
అడ్వకేట్, గిద్దలూరు

నోటీసు

(సి.పి.సి. ఆర్డర్ 38 రూల్ 5)
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం: 996/2024
ఇన్
ఓ.ఎస్. నెం: 601/2024

మొఘల్ కరిముల్లా ...పిటీషనర్

వర్సెస్

షేక్ గౌషియా ... రెస్పాండెంట్

టు,

షేక్ గౌషియా, భర్త: మహమ్మద్ రెహమాన్, వయసు: 35 సం॥, నివాసం: డోర్ నెం: 2-09, పోస్టాఫీసు బజారు, హజరత్ గూడెం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని, ఐ.ఏ. నెం: 996/2024 నందు నీ తాలూకు పిటీషన్ షెడ్యూలు ఆస్తిని జప్తు చేయమని పిటీషనరు, పై కోర్టులో దాఖలు చేయగా కోర్టు వారు నోటీసు ముట్టిన 3 రోజుల లోపల నిన్ను దావా మొత్తమునకు 3వ పార్టీ సెక్యూరిటీ ఇవ్వవలసి నదిగా ఉత్తర్వులు పాలించియున్నారు. ఇందు విషయమై నీకు పలు పర్యాయములు నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత ఈ దినపత్రిక నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా ఈ దినపత్రిక నోటీసు తేదీ నుండి 3 రోజుల లోపల 3వ పార్టీ సెక్యూరిటీ ఇవ్వవలసినది. లేని యెడల పిటీషను షెడ్యూలు ఆస్తిని జప్తు చేయబడును. కావున నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 12-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గాని హాజరై తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు ఐ.ఏ.నెం: 996/2024 పిటీషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 12-03-2025
గిద్దలూరు

కె.గురవయ్య
అడ్వకేట్, మార్కాపురం
దూదేకుల సిద్దయ్య,
అడ్వకేట్, గిద్దలూరు

నత్తే నయం..!

- ఆరేళ్లుగా పూర్తికాని బాలికల వసతి గృహం భవన నిర్మాణం
- ఇక్కట్లకు గురవుతున్న విద్యార్థినులు

నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన వసతి గృహం ఇదే..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు వసతి కల్పించేందుకు ఆర్ఎంఎస్ఎ ఫేజ్-5 ద్వారా రూ. కోటి 94 లక్షల 21 వేలు నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో స్థానిక వినుకొండ రోడ్డులో బాలికల వసతి గృహ నిర్మాణానికి 2019 ఆగష్టు 9న అప్పటి యర్రగొండపాలెం ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శంకుస్థాపన చేశారు. 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా 30 శాతం పనులు నిలిచిపోయాయి. పనులు ప్రారంభించి ఆరేళ్లు దాటిన భవన నిర్మాణం పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వమైనా పూర్తి చేస్తుందన్న ఆశతో విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఈ పాఠశాలలో చదివించడానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తల్లిదండ్రులు బాలికలను తీసుకు వస్తున్నారు. దీనికి తోడు ఎక్కువ శాతం వలస కూలీలు కావడంతో తమ పిల్లలను వసతి గృహంలో విడిచిపెట్టి బతుకుదెరువు కోసం వెళ్లవచ్చని ఆశ పడుతున్నారు.

నిర్మాణం పూర్తి కాకపోవడంతో..

ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల వసతి గృహ నిర్మాణం పూర్తి కాకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యర్రగొండపాలెంలో ఎస్‌సి బాలికల వసతి గృహం ఉంది. అందులో పరిమితికి మించి బాలికలు ఉండడంతో కొత్త వారికి అవకాశం కలగడం లేదు. దీంతో వసతి గృహంలో ఉండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకోవాలనే బాలికలకు నిరాశే ఎదురవుతుంది. ప్రస్తుతం యర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థినీ, విద్యార్థులు 900 మంది ఉన్నారు. వీరిలో 470 మంది బాలికలు కాగా మిగతా వారు బాలురు. 470 మంది బాలికల్లో 180 మంది బాలికలు యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఎస్‌సి బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నారు. ఇంకా వంద మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరి చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ వసతి సౌకర్యం లేకపోవడంతో నిరాశతో వెనక్కి వెళ్లిపోతున్నారు.

30 శాతం పనులు పూరైతే..

ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల వసతి గృహం పనులు 30 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి. అంతలోనే ప్రభుత్వం మారింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నిర్మాణ పనులు ఆగిపోయాయి. పాలకులు, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వసతి గృహ నిర్మాణంలో మిగిలి ఉన్న 30 శాతం పనులను పూర్తి చేసినట్లయితే సుమారు 200 నుంచి 250 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలకు వసతి కలగనుంది. వసతి సౌకర్యం ఉంటే వలస వెళ్లే పేదలు తమ పిల్లల్ని వారితో పాటు తీసుకెళ్లకుండా వసతి గృహంలో ఉంచి వలసలు వెళ్తామని చెబుతున్నారు.

భవన నిర్మాణం పూర్తి చేయాలి

టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి,

యర్రగొండపాలెం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా నిర్మాణంలో ఉన్న వసతి గృహ భవన సదుపాయం 70 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు పూర్తి కాక పోవడంతో వినియోగంలోకి రాలేదు. కేంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించనందు వలనే నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలకు వసతి సౌకర్యం లేక చదువులను మధ్యలోనే నిలిపివేస్తున్నారు.

అడ్మిషన్లు వస్తున్నా వసతి లేక ఇబ్బందులు

కె రమాదేవి, ప్రధానోపాధ్యాయులు

ప్రతిరోజూ తమ బాలికలను పాఠశాలలో చేర్పించుకోవాలని అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు వస్తూనే ఉన్నారు. వసతి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో గత్యంతరం లేక అడ్మిషన్లు తీసుకోకపోవడంతో వారు నిరాశతో వెళ్లి పోతున్నారు. పాఠశాల అనుబంధంగా ఉన్న వసతి గృహ నిర్మాణం పూరైతే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

టిప్పర్ బైకునుఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఏల్చూరు, పుట్టావారి పాలెం గ్రామాల మధ్య అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఏల్చూరు గ్రామ శివారు ప్రాంతంలోని రామిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన డక్కా రామారావు (48) మృతిచెందాడు. మృతుడు బైకు పూలు తీసుకొని నరసరావుపేట మార్కెట్‌కు బైకుపై బయలు దేరాడు. బైకు టోల్ గేట్ సమీపంలోకి రాగానే ఏల్చూరు నుంచి పుట్టావారి పాలెం గ్రామం వైపు మట్టిలోడుతో వెలుతున్న టిప్పర్ ఢీకొంది. దీంతో రామారావు అక్కడిక్కడే మృతిచెందాడు. మతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ పట్టాభి రామయ్య పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - బాపట్ల

చదువు రావడం లేదని, మనస్థాపంతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోటు రాసి పదో తరగతి విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బాపట్ల పట్టణంలోని అక్బర్ పేటలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అక్బర్ పేటకు చెందిన జి . వేణు (19) చదువులో రాణించలేకపోతున్నానని తీవ్ర మనస్థాపనతో ఆత్మహత్యఉ పాల్పడ్డాడు. ఈ విషయాన్ని తాను రాసిన లేఖలో పేర్కొన్నాడు. మతుడు వేణు రెండుసార్లు పదవ తరగతి ఫెయిల్ అవ్వడంతో ఇంటర్మీడియట్ దూరవిద్య ద్వారా చదువుకునేందుకు ఫీజు చెల్లించాడు. మతుడు వేణు తండ్రి జి. రమేష్ బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. తల్లి ఒంగోలులో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు.

యూటర్న్ ఏర్పాటు చేయాలి

గొట్టిపాటి కాలనీ వాసుల వేడుకోలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండల పరధిలోని పుట్టావారిపాలెం గ్రామానికి ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో గొట్టిపాటి కాలనీ ఉంది. ఈ కాలనీలో ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలకు 40 కుటుంబాల వారు 20 సంవత్సరాలుగా నివసిస్తున్నారు.ఈ కాలనీని ఆనుకుని అద్దంకి, నార్కెట్ పల్లి రహదారి ఉంది. కాలనీ సమీపంలో రహదారిపై యూటర్న్ లేకపోవడంతో కాలనీకి చెందిన వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు కూడలికి చేరుకుని అక్కడ నుంచి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న అన్నవరప్పాడు గ్రామం వద్ద రహదారిపై యూటర్న్ తీసుకొని పుట్టావారిపాలెం రావాల్సి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పుట్టావారిపాలెం గ్రామం నుంచి గొట్టిపాటి కాలనీకి చేరుకునేందుకు కుడివైపున వెళ్లేవారు, రహదారిపై యూటర్న్ లేకపోవడంతో ఎడమవైపున వెలుతున్న ద్విచక్ర వాహనదారులను ఎదురుగా వచ్చిన వాహనాలు ఢీకొని మృతి చెందిన ఘటనలూ ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీ సమీపంలో రహదారిపై యూటర్న్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎన్నికల హామీల అమలు నత్త నడకే.!

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో చాలా మందికి డబ్బులు వేయడం లేదు. కోతలకు గత ప్రభుత్వం మాదిరిగానే దీన్ని ఎంచుకున్నారు. తల్లికి వందనం పథకం వచ్చే విద్యాసంవత్సరం నుంచి అని ప్రకటించారు. అంటే ఏడాది వృథాగా పోయింది. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.1500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు ఏటా రూ.18 వేలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి వంటివి ఎండమావులుగానే ఉన్నాయి. తొలి ఏడాదిలో కష్టంగానే కనిపిస్తున్నాయి. మరో వైపు ప్రతిపక్షాలు కూడా హామీలను గాలికి వదిలేశారంటూ విమర్శల దాడి పెంచాయి. హామీల అమలు కోసం ఆందోళనలు మొదలవుతున్నాయి. ఇక జిల్లాలో చూస్తే వైసిపి పాలనలో నిర్లక్ష్యానికి గురైన వాటిని ప్రస్తావించి అధికారంలోకి రాగానే చేప డతామన్నారు. నియోజకవర్గాల్లోనూ భారీగా హామీలిచ్చారు. జనం ఏది అడిగితే దాన్ని కాదనకుండా చేస్తామన్నారు. ఇప్పుడు నిధుల్లేక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికీ దీనిపై స్పష్టత లేదు. పశ్చిమప్రాంతంలో ఇదొక సెంటిమెంట్ అంశంగా ఉంది. దాన్ని గుర్తించి అన్ని చోట్లా హామీలు ఇచ్చారు. ఇప్పుడు కాలయాపన చేస్తున్నారు. జిల్లాలో కీలకమైన వెలిగొండ ఏడాదిలో పూర్తిచేస్తామని మొదట్లో చెప్పారు. తర్వాత దాన్ని రెండేళ్లకు నెట్టేశారు. ఇప్పటికే 8 నెలలు అవుతోంది. అదిగో, ఇదిగో అనే సరికి ఏడాది పూర్తవుతుంది. ఇప్పటికీ దాని అసంపూర్తిగా ఉన్న పనులు మొదలుకాలేదు. నిధుల్లేవు. నిర్వాసితులకు, ప్యాకేజీలకు డబ్బులు ఇవ్వలేదు. పెండింగ్ ప్రాజెక్టులను మొదలుపెట్టలేదు. జిల్లా డెయిరీని పునరుద్ధరిస్తామన్నారు. దీన్ని వైసిపి ప్రభుత్వం గుజరాత్‌కు చెందిన అమూల్‌కు అప్పగించగా కూటమి ప్రభుత్వం దాన్నే కొనసాగిస్తోంది. ఆసియాలోనే పెద్దదైన పాలపొడి ఫ్యాక్టరీ మూతపడే ఉంది. సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధరల్లేవు. పెట్టుబడి నిధి ఏర్పాటు కాలేదు. గిట్టుబాటు ధరలకూ చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాల్లో అండర్‌డ్రైనేజీ వ్యవస్థలకు హామీలు ఇచ్చారు. భూకుంభకోణాలపై విచారణలు అన్నారు. చెప్పినవేమీ ఇప్పుడు కనిపించడం లేదు. వినిపించడం లేదు. ఒంగోలులో జరిగిన భూకబ్జాలపైనా ఇప్పుడు విచారణ కూడా లేకుండా పోయింది. ఇళ్లస్థలాలు అలాగే ఉంచారు. టిడ్కో ఇళ్లను అప్పగించలేదు. నిధుల్లేక ఏ పనులూ చేయడం లేదు. రహదారుల మరమ్మతులు ఎలా సాగుతున్నాయో జడ్పీ సమావేశంలో సభ్యుల ఆవేదనలోనే తేలిపోయింది. ఏదేమైనా పాలనలో వేగం లేదు. ఆశలు నెరవేరలేదు. తాజాగా విజన్-2047 అంటూ కొత్త వ్యూహాలతో ప్రైవేటు రంగం విస్తరణకు దారులు తెరుస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వ పాత్ర, బాధ్యత తగ్గిపోనుంది. ఇచ్చిన హామీలు అమలుకావాలి. వెనుకబడిన జిల్లాగా ప్రకటించినా కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు ఒత్తిళ్లు తేవాలి. ఆ దిశగా అడుగులు వేయాలి.

రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్ర పరిరక్షణ, నేర నియంత్రణ, మహిళా సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత విధులు ఉండాలని, అట్రాసిటీ కేసుల దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేసి బాధితులకు సకాలంలో పరిహారం అందేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. బాలికలు/మహిళలు/యువకులు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి, అదశ్యమైన వారి జాడ తెలుసుకోవాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు.జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, చీమకుర్తి సిఐ సుబ్బారావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

భూముల రీసర్వేలో లోపాలు ఉండకూడదు..

(మొదటిపేజీ తరువాయి)

జారీచేయాలని సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్‌భాషాను ఆదేశించారు. అనంతరం ఎం.వేములపాడు సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. భూముల రికార్డులకు సంబంధించిన ఆన్లైన్ వెబ్‌సైటును పరిశీలించారు. భూముల మ్యుటేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం తహశీల్దారు కార్యాలయాన్ని కూడా ఆమె తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట తహశీల్దారు వేమూరి ఆదిలక్ష్మి, మండల ఇన్‌ఛార్జి సర్వేయర్ ప్రవీణ్‌కుమార్, సర్వేయర్లు సంధ్యారాణి, బ్రహ్మేంద్ర, ఖాదిర్, బ్రహ్మయ్య, హరికృష్ణ వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రించవచ్చని చెప్పారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పశువైద్యాధికారులు పౌల్ట్రీ రైతులను తీసుకోవాల్సిన జీవ భద్రత చర్యలను వివరించామని, ముందు జాగ్రత్తగా టీకాలు వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో 1,62,500 గుడ్లు పెట్టే కోళ్ల ద్వారా 3,20,77,500 గుడ్లు సంవత్సరానికి మన జిల్లాలో ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కావున ప్రజలందరూ ఉడికించిన కోడిగుడ్డు మరియు మాంసంను ఆహారంగా తీసుకోవచ్చని తెలిపారు.

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజా సంఘాల నాయకుల కరపత్ర ప్రచారం

ప్రజాశక్తి - రేపల్లె

ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల సమస్యలపై పోరాడే పిడిఎఫ్ నేత కెఎస్.లక్ష్మణరావును ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 27 నకృష్ణా,గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ ద్యోగులు, ఉపాధ్యాయులు మేధావులు, నిరుద్యోగులు కోసం కేటాయించిన శాసనమండలి స్థానాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కెఎస్. లక్ష్మణరావు హిందూ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ప్రజాక్షేత్రంలో 14 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉద్యోగులు,కార్మికులు సామాన్యప్రజల సమస్యలపై గళం వినిపిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మణరావు గెలుపు ఉద్యోగులు,కార్మికులు గెలుపని తెలిపారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో ప్రభుత్వ వ్యవస్థలు బాగుండాలంటే పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు, సిఐటియు,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు కె.ఆశీర్వాదం వై.నవీన్, జె.ధర్మరాజు బి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- బాపట్ల

గడచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశ నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల , కర్లపాలెం, పిట్టల వానిపాలెం మండలాలకు చెందిన బాధితులకు సిపిఎం సహాయ నిధి మంజూరైన చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సకాలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఒసిలు అందించ కుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఒసిలు అందజేస్తూ బాధితులకు బాసటగా నిలుస్తోందన్నారు. బాపట్ల మండలం కుక్కలవారి పాలెం గ్రామానికి చెందిన మారిన రిత్విక్ కార్తికేయ రెడ్డి కి రూ.3,32,996, అడవి గ్రామానికి చెందిన పేసికం గ్రీష్మంత్‌కు రూ.3,01,490, గుడిపూడి గ్రామానికి చెందిన గరికపాటి సత్యనారాయణ కు రూ.37,292, కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం కు చెందిన టి.సత్యవతికి రూ.1,49,040, పిట్టలవాని పాలెం మండలం చందోలుకు చెందిన ఆయిషా ఫిరోజ్‌కు రూ.6,11,121, పిట్టలవానిపాలెం గౌడ పాలెం గ్రామానికి చెందిన ఉప్పాల వాణి కి రూ.20,000 చెక్కును నరేంద్ర వర్మ అందజేశారు.

రక్తదానం చేస్తున్న ఆర్టీసి సిబ్బంది

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - బాపట్ల

రక్తదానం ప్రాణదానంతో సమానమని బాపట్ల ఆర్‌టిసి డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆర్‌టిసి డిపో మేనేజరు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాల సౌజన్యంతో కొత్త బస్టాండులో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో అనేక ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటించి ప్రమాదరహిత ప్రయాణం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ కోటేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ పి. నాగేశ్వరరావు, ఆర్‌టిసి యూనియన్ నాయకులు వైఎస్.రావు, ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని రేషన్ దుణాలను సివిల్ సప్లై అధికారులు మంగళవారం తనిఖీ నిర్వహించారు. తొలుత పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని 16వ నంబర్ రేషన్ దుకాణంలో తనిఖీ చేశారు. అనంతరం చల్లారెడ్డిపాలెం పంచాయతీలోని కటారిపాలెం 29వ నంబరు రేషన్ దుకాణంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని 16వ నంబరు రేషన్ దుకాణంలో 5 క్వింటాళ్ళ బియ్యం, మూడు చక్కెర ప్యాకెట్లు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లు తహశీల్దారు పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు గీతారాణి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : సిఐ

ప్రజాశక్తి- అద్దంకి

విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని పట్టణ సిఐ ఎ. సుబ్బరాజు తెలిపారు. స్థానిక విద్యా నగర్ లోని రాయల్ జూనియర్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజా స్వామ్య దేశమని తెలిపారు. దేశంలోని ప్రతి పౌరునికి స్వేచ్ఛా యుత హక్కు కల్పించడం కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. ఆ చట్టాలపై విద్యార్థి దశ నుంచే పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బండారు రాఘవ,వి. శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ సుబ్బరాజు

శబ్దకాలుష్యం నుంచి కాపాడాలని వినతి

ప్రజాశక్తి-బాపట్ల

రాత్రి సమయాల్లో శబ్ద కాలుష్య బారి నుంచి పట్టణ ప్రజలను కాపాడాలని కోరుతూ బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి.సాయిబాబు జిల్లా ఎస్‌పి తుషార్ డూడి కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాత్రి పది గంటల తర్వాత, ఉదయం 6 గంటల లోపు ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతి మంజూరు చేయరాదని కోరారు. రాత్రి సమయంలో విపరీతమైన శబ్దకాలుష్యం వల్ల నిద్రకు దూరమై, ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. ప్రార్థన స్థలాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై నిషేధం విధిస్తూ గత నెలలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు.. శబ్ద విస్తరణకు ఉపయోగించే ధ్వని పరికరాలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో ప్రధానంగా రాత్రి వేళల్లో శబ్దకాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు సత్యప్రసాద్ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఫోరమ్ సభ్యుడు గూడంశెట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎస్‌పికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - అద్దంకి

నేటి విద్యార్థులు రేపటి సమాజ నిర్మాతలుగా క్రమశిక్షణతో మెలిగి బాగా చదువు కోవాలని తద్వారా మెరుగైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని విశ్రాంత బ్యాంకు ఉద్యోగి బాబూరావు తెలిపారు. అద్దంకిలోని గాజులపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తన మనవరాలు ఖ్యాతి పుట్టినరోజు సందర్భంగా నోట్ పుస్తకాలు పెన్నులు, పెన్సిల్స్, ప్యాడులు మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఏడు కేజీల కేకును విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఎస్. నాగమణి, ఉపాధ్యాయులు సుబ్బారావు, జె.సుధారాణి, పాఠశాల ఆయా లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

వెండి సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకూరు మండలం గూడవల్లి గ్రామం లోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనరసింహ స్వామి వారికి దాతలు వెండి యజ్ఞోపవీతము బహూకరించారు నగరం మండలం బెల్లంవారి పాలెంకు చెందిన దాతలు వెలగపూడి రత్న ప్రకాష్ శ్రీహర్ష దంపతులు 188 గ్రాముల యజ్ఞోపవీతాన్ని అర్చకులకు అందజేశారు.

వెండి సామగ్రి అందజేస్తున్న దాతలు

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - బాపట్ల

ర్యాగింగ్ విష సంస్కృతి వికత రూపంలో దాల్చితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బాపట్ల పట్టణ సిఐ రాజుపాలెం రాంబాబు తెలిపారు. బాపట్ల ఎన్‌టిఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో ర్యాగింగ్‌పై నివారణపై విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ ఆహ్లాదాన్ని పంచే వాతావరణంలో ఆత్మీయ పలకరింపులతో విద్యార్థుల నడవడిక ఉండాలన్నారు. జూనియర్లను వేధింపులకు గురి చేయాలన్న ఆలోచన వల్ల మొత్తం వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ర్యాగింగ్ అనే ఆటవిక చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. సున్నితమైన పలకరింపు తో విద్యార్థుల మధ్య ఒక మంచి సుహృద్భావ వాతావరణం ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ర్యాగింగ్ అనే విష సంస్కృతి విజృంభిస్తే భవిష్యత్తు తలుచుకుంటేనే భయమేస్తుందని పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే అనేక రకాల శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ర్యాగింగ్ జరిగిన పరిస్థితిని బట్టి శిక్షలు ఖరారు చేసేలా చట్టం పకడ్బందీగా ఉందన్నారు. వేధింపుల వల్ల జరిగే అనర్థాలు తెలుసుకోవాలన్నారు. సున్నితం, సుతారంగా తోటి విద్యార్థులను ఆదరించే మనస్తత్వం కళాశాల విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. దీని ఫలితంగానే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. వేధింపుల వల్ల అనేక ఘటనలు కలవర పెడుతున్నాయన్నారు. అనేక విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారికి ఎదురయ్యే ఇబ్బందులు కచ్చితంగా తెలుసుకుంటే జీవితం ఎంత భయంకరంగా ఉంటుందో అర్థం అవుతుందని తెలిపారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. కఠినమైన చట్టాల గురించి నిశితంగా వివరించాలన్నారు. ఇప్పటికే బాపట్ల జిల్లా పోలీస్ శాఖ దీనిపై ఒక సమర్థవంతమైన ఆలోచన విధానంతో ముందుకెళ్తుందని సిఐ తెలిపారు. ఎస్‌పి తుషార్ డూడి ఆదేశాల మేరకు అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, కళాశాల అసోసియేట్ డీన్ ఎమ్మెస్ బేగ్, ప్రొఫెసర్ అరుణకుమారి , విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ రాంబాబు

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న జేడీ బేబీరాణి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ కు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. తదనంతరం రిటైర్డ్ అయిన నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నెరియన్స్ ను సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ నాన్‌గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్, ప్రకాశం జిల్లా చైర్మన్ టి.వి.రమేష్‌బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. సన్మానం పొందిన వారిలో భాస్కర్‌రావు, హరినాథ్‌బాబు, చెంచయ్య, సత్యన్నారాయణ, చిన్నయ్య, బాలబ్రహ్మం, కుసుమకుమారి, అదేయ్య, గోపి ఉన్నారు. ఈ సందర్భంగా జేడీ బేబీరాణిని కూడా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కోటేశ్వరరావు, వాసు, శంకర్‌రావు, క్రిష్ణాంజనేయులు, రవిచంద్ర, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

భూమి ఆక్రమించిన వారిని అరెస్టు చేయాలి

కలెక్టరేట్ వద్ద బాధితుల ఆందోళన

డిఆర్‌ఒకు అర్జీ ఇస్తున్న నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంతనూతలపాడులో మాదిగ మాన్యం కొనుక్కున్నామని భూఆక్రమణకు పాల్పడిన వైసిపి రెడ్ల ముఠాను అరెస్టు చేయాలని, మాన్యం బొమ్మల చెంచయ్య వారసులకి స్వాధీనం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద మాదిగ మాన్యం భూమి వారసులతో కలిసి ఆందోళన చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసును కలసి అర్జీ ఇచ్చారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లన్నీ డిఆర్‌ఓకి చూపించి వివరించారు. డిఆర్‌ఓను కలిసిన వారిలో మాదిగ మాన్యం వారసులు బొమ్మల దేవ సహాయం, బొమ్మల యాకోబు, బొమ్మల ఏలియా బొమ్మల చెంచయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి ఉన్నారు.

పెన్షనర్ల పట్ల

ప్రభుత్వాల మొండివైఖరి తగదు..

- ఈపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు అమలు చేయాలి..
- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ధర్నా

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పుల్లారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పెన్షనర్ల పట్ల ప్రభుత్వాలు మొండి వైఖరితో ఉన్నాయని, సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన ఉద్యోగుల పెన్షన్ అమలులో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని పలువురు పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మంగళవారం నాడు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ శేషయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పెన్షనర్ల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని దుయ్యబట్టారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాంబాబు మాట్లాడుతూ కేంద్రం వద్ద ఈపీఎఫ్ ఖాతాదారుల సొమ్ము (ఫండ్) రూ.8.88 లక్షల కోట్లకు ఏటా రూ.52 వేల కోట్లు వడ్డీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంటే కేవలం రూ.14 వేల కోట్లు మాత్రమే పెన్షన్‌గా చెల్లిస్తున్నారని, మిగిలిన పెన్షనర్ల వడ్డీ రూ.36 వేల కోట్లు ప్రభుత్వం తన ఇతర అవసరాలకు బదలాయించటం ఆక్షేపణీయమన్నారు. ఈపీఎఫ్ పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.9 వేలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే 12వ పిఆర్సీతో పాటు, ఐఆర్ కూడా ప్రకటించాలని కోరారు. జనవరి 2024 నుంచి జులై వరకు రావలసిన డిఏలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్లకు రైల్వేలో 50 శాతం రాయితీ పునరుద్ధరించాలని కోరారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఏవీ.పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన డిఎ ఎరియర్స్ బకాయిలు, 2018 పిఆర్సి బకాయిలు, పీఎఫ్ బకాయిలు, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన గ్రాడ్యుటీ, కమిటేషన్, ఏపీజిఎల్ఐ, జిఐఎస్ వంటి పెండింగ్ బకాయిలు రూ.25 వేల కోట్ల మొత్తం రావాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగాల్లో 30 ఏళ్ల నుంచి 35 ఏళ్ల పాటు కాంట్రాక్ట్ పద్ధతిన సేవలందించే అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, మున్సిపల్, పంచాయతీ, వెలుగు, ఎన్ఆర్‌జిఎస్, వివిధ స్కీం వర్కర్లకు కనీస పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరో నాయకులు అయ్యపరెడ్డి మాట్లాడుతూ నిరంతరం పెరుగుతున్న నిత్యావసర ధరల కనుగుణంగా ప్రతి ఆరు నెలలకోసారి కరువు భత్యం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్స్‌కు పెండింగ్ బకాయిలు చెల్లించి హెల్త్ కార్డులు అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టివిఆర్.సుబ్బారావు, పి.పేరయ్య, బడితల మోహన్‌రావు, ఎస్.రాబిన్ రవికుమార్, దామరాజు నాగేశ్వరరావు, పి.నరసింహారావు, ఎం.శ్రీనివాసరావు, యు.బ్రహ్మయ్య, జి.రాఘవరావు, పి.మీనాకుమారి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది

'జనరల్ సెక్రటరీ' శ్రీనివాసరెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి రాష్ట్ర జీసీజీటిఏ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కళాశాల బృందం ఘనంగా సత్కరించింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ సభలో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి కళాశాలకు అందించిన సేవలను కొనియాడారు. ఐక్యుఏసి సంచాలకులు కుసుమ కుమారి, పి యామిని అమ్మాజీ స్వాగతోపన్యాసం చేశారు. మన్నె శ్రీనివాసులు, డాక్టర్ పి. ఇందిర, డాక్టర్ మంజుల భారతి, డాక్టర్ ఏ.వి.రాజలక్ష్మి , జె.ఎన్.సురేష్ కుమార్ తదితర అధ్యాపక బందం మాట్లాడి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

మోడల్ స్కూల్ విద్యార్థుల

క్షేత్రస్థాయి పర్యటన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం మండలం మీట్టమీదపల్లె గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్‌లో వృత్తివిద్య కోర్సులు చదివే విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బోడిచెర్ల గ్రామంలోని గ్రామ, వార్డు సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. పాఠశాల ప్రధానాచార్యులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో వచ్చిన 100 మంది విద్యార్థులకు అక్కడి సచివాలయ సిబ్బంది తమ విధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, వృత్తి విద్య ఉపాధ్యాయులు ఉస్మాన్ భాషా పాల్గొన్నారు.

దీక్షలను ప్రారంభిస్తున్న సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్

సమ్మె కాలపు

ఒప్పంద హామీలు అమలుచేయాలి

ఏపి మున్సిపల్ వర్కర్స్ ఆఫ్ ఫెడరేషన్ యూనియన్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత సమ్మె కాలపు ఒప్పంద హామీల అమలు చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఆఫ్ ఫెడరేషన్ యూనియన్ రిలే దీక్షలు చేపట్టింది. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాడు ఆ యూనియన్ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. ఈ దీక్షనుద్దేశించి సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ గత ఏడాది మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా పాలకవర్గం పలు హామీలు ఇచ్చిందన్నారు. హామీల అమలకు కూటమి ప్రభుత్వానికి అనేక దఫాలుగా వినతి పత్రాలు అందించినా హామీలు అమలు కాలేదన్నారు. అప్పటి ప్రతిపక్షంలోని టిడిపి, జనసేన నేతలు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన వైనాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి 9 నెలలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం పట్ల కార్మికులను దగా చేసినట్లుగా పేర్కొన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని సమ్మె కాలంలో ఒప్పంద డిమాండ్లు, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఆప్కాస్‌లో ఉన్న కార్మికులకు సంక్షేమ పథకాల అమలుకు జీవోల రూపంలో విడుదల చేయాలని కోరారు. కార్మికులపై రాజకీయ నాయకులు వత్తిడి చేస్తున్నారని విమర్శించారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమన్నారు. పనికి ఆపిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ నగర కార్యదర్శి టి.విజయమ్మ కార్మికులకు మజ్జిగ అందించి రిలే దీక్షలు విరమింపజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.వంశీ, ఎం.బాబు, కె.కృపాకర్, వెంకట్రావు, పద్మ, వెంకాయమ్మ, సంతోషమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సీఈ కెవిఎన్.రాజు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బిఎడ్ పరీక్ష కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కేవీఎన్ రాజు హెచ్చరించారు. బిఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలు తలెత్తలేదని, యూనివర్శిటీ నిబంధనల ప్రకారమే సజావుగా జరుగుతున్నాయని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎడ్ పరీక్షల నిర్వహణలో ఆయా పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది యూనివర్శిటీ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అవకతవకలకు పాల్పడినా, అలసత్వం ప్రదర్శించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణ విషయంలో ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఎవరైనా మార్కులు వేయిస్తామని గానీ, పాస్ చేయిస్తామని గానీ డబ్బులు వసూలు చేసినట్లుగా తమ దృష్టికి వస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికావాల్సిన అవసరం లేదన్నారు.

క్యూరింగ్‌లో జాగ్రత్తలు పాటించాలి

పొగాకు బోర్డు సెక్రటరీ వేణుగోపాల్

పొగాకు క్యూరింగ్‌ను పరిశీలిస్తున్న వేణుగోపాల్

ప్రజాశక్తి-పొదిలి

రైతులు సరైన పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలిచి క్యూరింగ్ చేయాలని పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్ సూచించారు. మంగళవారం ఆయన దక్షిణ ప్రాంత తేలిక నేలల ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావుతో కలిసి పొదిలి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని కంభాలపాడు మరియు పోతవరం గ్రామాలలో పొగాకు తోటలను పరిశీలించారు. రైతులకు చెందిన పొగాకు బ్యారన్‌లను, క్యూరింగ్ ప్రదేశాలను, గ్రేడింగ్ పందిరిలను సందర్శించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరియైన పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలిచి క్యూరింగ్ సకాలంలో చేసుకోవాలని దానికి సంబంధించి షెడ్యూల్‌ను జాగ్రత్తగా పాటించాలన్నారు. క్యూరింగ్ చేసే సమయంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా బీట్ గొట్టం మీద జాలీని ఏర్పరుచుకోవాలని, క్యూరోమీటర్లను వాడాలన్నారు. గ్రేడింగ్ సమయాలలో అత్యంత జాగ్రత్తతో వ్యవహరించి అన్య పదార్థాలు కలవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్వరలో వేలం ప్రారంభం కానున్నందున మంచి నాణ్యమైన పొగాకును, అన్యపదార్థాలు కలవని పొగాకును చక్కగా గ్రేడింగ్ చేసుకొని సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం పొగాకు బోర్డు ఆవరణలో జరుగుతున్న ఆధునికీకరణ పనులను వారు స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. వేలం కేంద్రం ఆవరణలో రైతులకు సౌకర్యాలను మెరుగుపరచడం, సిసి మరియు బిటి రోడ్ల నిర్మాణం పరిశీలించారు. త్వరలో వేలం ప్రారంభం కానున్న సందర్భంగా ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.గిరి రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువును సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

చెరువు ఆక్రమణపై సర్వే

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని బోడవలదిన్నె రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 6లో ఉన్న చెరువు ఆక్రమణలకు గురైందని బోడవలదిన్నె గ్రామస్తులు తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మంగళవారం ఆయన చెరువును పరిశీలించారు. చెరువు మొత్తం సర్వే చేశారు. మొత్తం 30 ఎకరాల ఐదు సెంట్లు ఉన్నట్లుగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆక్రమణకు గురి కాలేదని తెలిపారు. ఎవరైనా ఆక్రమణకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దాసరి మల్లికార్జున, సర్వేయర్ బ్రహ్మారెడ్డి, విఆర్‌ఓ ఓబులపతి, విఆర్‌ఎ రామలింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

15 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ స్థానంలో నూతనంగా క్లస్టర్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఈవో రాజాల కొండారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని ఉపాధ్యాయులకు ఈ నెల 15వ తేదీన క్లస్టర్ స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ స్థాయి శిక్షణ సక్రమంగా జరగని కారణంగా క్లస్టర్ స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఆ మేరకు ప్రతి నెల మూడవ శనివారం క్లస్టర్ స్థాయిలో ఉపాధ్యాయులందరికీ అకడమిక్ శిక్షణ ఉంటుందని ఇందులో భాగంగా ఈనెల 15న మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణకు హాజరుకావాలని ఆయన కోరారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

సీఎం సహాయనిధి పేదలకు వరం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

సీఎం సహాయనిధి పేదలకు వరం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మంగళవారం ఆమె నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు కాబడిన ఆర్థికం సహాయ చెక్కులను లబ్ధిదారులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్యం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం సహాయ నిధి మంజూరు చేసినట్లు ఆమె చెప్పారు. మంగళవారం నియోజకవర్గంలో 29 మందికి రూ.21,72,554లను ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

గుండెకు భరోసా 'స్టెమీ'

ప్రజాశక్తి-కొండపి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వరలక్ష్మి

గుండెపోటు వచ్చిన తొలి గంట అత్యంత కీలకమని కొండపి సామాజిక హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వరలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్టెమీ-గుండెకు భరోసా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ కుండ వ్యాధులకు చికిత్సలో అత్యాధునిక వైద్యాన్ని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొని వచ్చిందని అన్నారు. ఛాతిలో నొప్పితో బాధపడుతున్న వ్యక్తులు ఒక గంటలోపు (గోల్డెన్ అవర్)లో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే వెంటనే వైద్యులు ఈసీజీ తీసి గుండె సంబంధిత వ్యాధిని గుర్తిస్తే అవసరమైన వారికి 40 వేలు విలువ చేసే ఇంజక్షన్‌ను ఉచితంగా వేస్తామని తెలిపారు. ఛాతిలో నొప్పి, ఎడమ భుజం లాగడం, అకస్మాత్తుగా ఆయాసం, దడ, స్పృహ కోల్పోవడం, ఇటువంటి లక్షణాలు కలిగి ఉన్నవారు అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ వైద్యశాలలోని డాక్టర్లని సంప్రదించాలని తెలియజేశారు. అనంతరం ప్రజలకు సిబ్బందికి కరపత్రాల ద్వారా స్టెమీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ తేజ, డాక్టర్ పి.గీత, డాక్టర్ బి.పరిమళ, స్టాఫ్ నర్సులు, వైద్యశాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

13 నుంచి నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కొండపి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ట్రైనింగ్ సెంటర్లో ఈనెల 13 నుంచి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ హబ్ సెంటర్లో డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డేస్క్ అటెండెన్స్ కోర్స్ మరియు టైలరింగ్‌పై మూడు నెలల పాటు శిక్షణ తరగతులు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆఖరి తేదీ ఈ నెల12 అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులకు 13వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. డొమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ అటెండెంట్ విద్యార్హత 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్, టైలరింగ్ శిక్షణకు విద్యార్హత 8వ తరగతి అని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 8897964505 నెంబరులో సంప్రదించాలని కోరారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో

ఎంపీడీవో కార్యాలయంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-కొండపి

ఎంపీడీవో కార్యాలయం పరిసరాల్లో అధికారులు పారిశుధ్య చర్యలు చేప్టారు. కార్యాలయం పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని మంగళవారం ప్రజాశక్తిలో 'అధ్వానంగా ఎంపిడివో కార్యాలయం' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో రామాంజనేయులు పారిశుధ్య కార్మికుల చేత పనులు చేపట్టారు. మంగళవారం కార్యాలయం చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు. మురికి నీరు ఉన్న ప్రదేశాలలో శుభ్రం చేసి దోమలు చేరకుండా బ్లీచింగ్ చల్లించారు. కార్యాలయం ఆవరణ చుట్టూ పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రపరిచారు.

ఢిల్లీ ధర్నాలో ఎల్‌ఐసి ఏజెంట్లు

ప్రజాశక్తి-కనిగిరి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఏజెంట్లు

మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో ఎల్ఐసి కనిగిరి శాటిలైట్ కార్యాలయం నుంచి, కందుకూరు బ్రాంచ్ నుంచి అనేకమంది ఏవోఐ యూనియన్ ఆధ్వర్యంలో వెళ్లారు. జీవిత బీమా సంస్థలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానాలకు వ్యతిరేకంగా ఏఓఐ యూనియన్ (సిఐటియు) మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణలో భాగంగా నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అనుమతించేందుకు మరియు ఏజెంట్లు సంక్షేమంలో కోత విధింపు, కార్పొరేషన్‌ను మనుగడకే ఇబ్బంది కలిగించే విధంగా సంస్కరణలను బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పాలసీదారుని వయస్సు 55 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు తగ్గించినందుకు, పాలసీలపై జిఎస్‌టిని ఎత్తివేయాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని ఏజెంట్లకు గతంలో మాదిరి కమిషన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎల్ఐసి ఏఓఐ (సిఐటియు అనుబంధ) యూనియన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు బెజవాడ శివయ్య, పి.మహేష్, సౌత్ సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య, మరియు కనిగిరి ఎస్ఓ అధ్యక్షులు కాకర్ల సత్యనారాయణ, ఎదురు మాల్యాద్రిరెడ్డి, పువ్వాడి తిరుపతయ్య, ఒంగోలు నుంచి లక్ష్మణ్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన కొర్రపాటి నాగేశ్వరరావు 4 వర్ధంతి సందర్భంగా దర్శి-కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వారి భార్య రమాదేవి, కుమారుడు కొర్రపాటి హరిబాబు, కోడలు రాణి, కొర్రపాటి మనవళ్లు తారకరామ్, దీపక్, సాయి, మేనకోడలు పద్మ మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- కారంచేడు

శనగ పంటలో పూతరాలడంపై రైతులు జాగ్రత్త వహించాలని ఎఒ సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని స్వర్ణపాలెం, దగ్గుబాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా శనగ పంటలో పూత రాలుతున్నట్లు తెలిపారు. దాని నివారణకు ప్లానోఫిక్స్ లేదా కాంటాఫ్ ప్లస్‌ను పిచికారీ చేసుకోవాలన్నారు. పొగాకు పంటలో కాండం తొలుచుపురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ ఎకరానికి 50 మిల్లీలీటర్లు వంతున పిచికారీ చేసుకోవాలన్నారు. విశిష్ట నంబరుతో కూడిన గుర్తింపు కార్డుల కోసం రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. పేర్లు నమోదు చేయించుకొన్న రైతులకు ప్రత్యేక యూనిక్ నెంబర్లతో కూడిన గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. పిఎం కిసాన్, అన్న దాత సుఖీభవ పథకాలు పొందడానికి యూనిక్ నెంబర్ల అవసమరని తెలిపారు. కార్యక్రమంలో ఎటిఎం హారిక , గ్రామ వ్యవసాయ సహాయకుడు దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : సొంత భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఎఒ మహేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పొన్నపల్లి,నడింపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులలో పంటలకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 14 అంకెలు గల విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులందరూ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

అద్దంకి : ప్రతి రైతు ప్రతేక్య యూనిక్ కోడ్ నంబర్‌కు తమపేర్లు నమోదు చేయించుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకష్ణ తెలిపారు. మండల పరిధిలోని పేరాయపాలెం, మోదేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందాలంటే యూనిక్ కోడ్ నంబర్ తప్పనిసరి అని తెలిపారు. ఈ నెల 15తో ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఉద్యాన అధికారి ఎస్.దీప్తి మాట్లాడుతూ రాయితీ పై బిందు మరియు తుంపర సేద్య పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు దుర్గారావు , ఎఇఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పర్చూరు : మండల పరిధిలోని నూతలపాడు, పోతుకట్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ రామమోహన్‌రెడ్డి మాట్లాడుతూ శనగ పంటలో వచ్చే ఎండు, వేరు కుళ మరియు తుప్పు తెగులు గురించి రైతులకు వివరించారు. తెగుళ్ల నివారణకు మందులు పిచికారీ చేయాలన్నారు. సొంత భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా రైతు సేవ సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేపల్లె : రైతులు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎఒ ఆర్.విజయబాబు తెలిపారు. మండల పరిధిలోని బేతపూడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కోసంరిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలను సన్మినిస్తున్న ఐక్య వేదిక నాయకులు

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దారు పీక సురేష్ బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, సర్వేయర్ హనుమంతరావు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అందులో భాగంగా అవార్డు గ్రహీలను ఏపీ ఎస్‌సి,ఎస్‌టి, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, తహశీల్దారు శ్రీ చరణ్, ఎఎస్‌ఒ అమర్నాథ్ కార్యాలయ సిబ్బంది, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, బాపట్ల జిల్లా అధ్యక్షులు జగన్నాథం యోహాను, జై భీమ్రావు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పులిపాటి హేబెలు, డిఎస్‌పి పార్టీ అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ మంద జోసెఫ్, ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, సభ్యులు జ్యోతి డేవిడ్, సయ్యద్ హుస్సేన్, మంచు హనుమంతరావు, జాన్‌రాజుపల్లి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి- అద్దంకి

సింగరకొండలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం హుండీని మంగళవారం లెక్కించారు. అద్దంకి డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో అద్దంకి భక్తజన సమూహం హుండిని లెక్కించారు. హుండీ ఆదాయం రూ.4,74,165 లక్షల వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి కోటిరెడ్డి, తాత హరిబాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండె వైద్య చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

గుండెపోటుకు గురైన వారికి ప్రాణం పోకుండా ప్రాథమిక చికిత్స, అవసరమైతే ఇంజక్షన్ వేసే సదుపాయం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.సుధాకరం తెలిపారు. గుండె పోటుకు గురైన వారికి అందించే చికిత్సపై రేపల్లె (సిహెచ్‌సి) ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న సదుపాయాలపై అవగాహన మంగళవారం అవగాహన కల్పించారు. ఎవరైనా గుండెపోటుకు గురైతే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురావాలన్నారు. వారికి స్టెమ్ యాప్ ద్వారా కార్డియాలజీ డాక్టర్‌తో చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

15 రోజులకే.. లేచిపోయిన తారు..

ప్రజాశక్తి -యద్దనపూడి

గ్రామాలలోని అంతర్గ రహదారులు గుంతలతో అధ్వానంగా తయారయ్యాయి. దీంతో ఈ హదారులపై ప్రయాణించేందుకు వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ఇటీవల ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ అధికారులు రోడ్లపై గుంతలకు మర్మతులు చేయించారు. అదేవిధంగా మండల పరిధిలోని యనమదల గ్రామంలో రాముల వారి దేవస్థానం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి తారు వేశారు. కేవలం 15 రోజులలోపే తారు లేచి పోయి మట్టి బయట పడింది. దీంతో ఈ ర హదారిపై రాకపోకలు సాగించే చోదకులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. కేవలం 15 రోజులకే తారు లేచి పోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలకు నాణ్యాతా ప్రమాణాలతో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

తారు లేచిపోవడంతో అధ్వానంగా మారిన రోడ్డు

ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- అద్దంకి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని మణికేశ్వరం గ్రామంలో మంగళవారం ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల పరిధిలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు సమస్యను అధికారుల దష్టికి పలుమార్లు తీసుకు వెళ్ళిన ఒకసారి కూడా ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయలేదని తెలిపారు. ప్రజల ఇబ్బందుల గురించి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దష్టికి మణికేశ్వరం గ్రామ టిడిపి నేతలు సమస్యను తీసుకు వెళ్లడంతో స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం మణికేశ్వరం గ్రామంలో ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మీరావలి, బుల్లియ్య,రఫీ, మేకల ఆది నారాయణ, మౌలాలి,మాధ్యూస్,బలరామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, విఆర్‌ఒ ధారవి, వెల్ఫేర్ అసిస్టెంట్ అంకారావు, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగేశ్వరరావుకు కళా పురస్కారం

ప్రజాశక్తి-అద్దంకి

అభినవ శ్రీహరిగా పేరుగాంచిన అద్దంకి (తన్నీరు) నాగేశ్వరరావుకి పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల కళాపురస్కారం ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. ఈ పురస్కారాన్ని ఈ నెల 16న పుట్టంరాజు కళాక్షేత్రంలో నిర్వహించనున్న వేడుకల్లో ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సాహితీ కౌముది గౌరవాధ్యక్షుడు శ్రీ వారణాసి రఘు రామశర్మ అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. రూ.5 వేల నగదు, పట్టువస్త్రాలు, జ్ఞాపికలను అందచేసి నాగేశ్వరరావును సత్కరించనున్నట్లు ట్రస్టు కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ కౌముది కార్యదర్శి కెవి.పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళీసుధాకరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు, కొండకావూరి కుమార్, రాజశేఖర్, కుందా సుబ్బారావు, కె. పాపారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో తనిఖీ

ప్రజాశక్తి- భట్టిప్రోలు

వేమూరు మార్కెట్ యార్డులోని ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ నిత్యావ సరుకులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. వేమూరు మండలం వరహాపురం నిర్వహిస్తున్న భూముల రీసర్వేను పరిశీలించారు. సర్వేపై అధికార్లకు తగు సూచనలు చేశారు. అనంతరం భట్టిప్రోలు మండలం సూర్యపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులకు తగిన సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్లు సుశీల, మేక శ్రీనివాసరావు, డిప్యూటీ తహాశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు

డెంగ్యూ, మలేరియాపై ముందస్తు జాగ్రత్తలు

- వైద్య, ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామనాధరావు
- జిల్లా మలేరియా అధికారులకు ఆదేశం

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు(మలేరియా) రామనాధరావు జిల్లా మలేరియా అధికారిని ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన ఒంగోలు జిల్లా మలేరియా అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప సంచాలకులు సందర్శించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డిఎం,హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎం,హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగ్యూ, దోమలతో వచ్చే వ్యాధులను నివారించుటకు అన్ని విభాగాల సహాయసహకారాలతో స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు రామనాధరావు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఏఎన్ఎంలు వెక్టార్ కంట్రోల్ యాప్‌లో దోమల పెరుగుదల ప్రదేశాలను గుర్తించి అప్‌లోడ్ చేయించాలని సూచించారు. ప్రజలు చేతులు, కాళ్లను దోమల కాటు నుంచి రక్షించుకోవాలని, పొడవైన లేత రంగు దుస్తులు ధరించాలన్నారు. దోమల నివారణ మందు (మస్కిటో రిపెల్లెంట్)లను వాడాలని, దోమలు రాకుండా ఇంటి కిటికీలకు, తలుపులకు మస్కిటో నెట్ మెష్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దోమల కాటు నుంచి రక్షించుకోవడానికి బెడ్లపై దోమ తెరలను ఉపయోగించాలని సూచించారు. ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు పెట్టాలని, వారానికి ఒకసారి నీటి నిల్వలను పారబోసి, పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' పాటించాలన్నారు. మలేరియా సిబ్బందికి కేటాయించిన రక్తపూతల లక్ష్యాలను ప్రతినెల విధిగా సాధించాలని, మాస్టర్ ప్లాన్, టూర్ డైరీ ప్రకారం గ్రామాలను సందర్శించాలని ఆదేశించారు. డిప్యూటీ డైరెక్టర్ వెంట జిల్లా మలేరియా అధికారి ఎన్.మధుసూదనరావు, డాక్టర్ వి.శ్రావణ్‌కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల విద్యకు

బడ్జెట్ కేటాయింపులు పెంచాలి..

రాష్ట్ర దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ డిమాండ్

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎస్సీ, ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని దళిత, గిరిజన బడ్జెట్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. మంగళవారం దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా సమావేశం ఒంగోలు పట్టణంలోని మల్లయ్య లింగం భవన్‌లో జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్‌కు 12 వేల సీట్లు అందుబాటులో ఉంటే, ఏటా సుమారు 30 వేల దరఖాస్తులు వస్తున్నాయని, 28 వేల మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం కోల్పోతున్నారని పేర్కొన్నారు. వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్ గా మిగిలిపోతున్నారని తెలిపారు. డ్రాపౌట్ల కోసం 20 గురుకులాల ఏర్పాటుకు బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీలకు భూమి కొనుగోలు పథకం ద్వారా ఏటా బడ్జెట్లో రూ.500 కోట్ల నిధులు కేటాయించి భూముల్లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందజేస్తున్న వైనాన్ని గుర్తు చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరు ఆందోళనకరంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతి ఏటా ఏడాదికి రెండుసార్లు జనవరి, జూలై మాసాల్లో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగాల్సి ఉండగా అమలుకు నోచుకోవడం విచారకరమన్నారు. మానిటరింగ్ కమిటీ కమిటీ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధ కోటి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం ఒక బాలుర, బాలిక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సూచించారు. ఇండియన్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పోస్కో కేసులలో ఎఫ్ఐఆర్ అయిన వెంటనే రిలీఫ్ అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు పేరం సత్యం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు స్మశాన స్థలాలు లేక వాగులు, వంకల్లో పూడ్చి పెడుతున్నారని, వారికి స్మశాన స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు, భారతీయ జై కిసాన్ పార్టీ నాయకులు ఎస్ మోహన్‌రావు, యానాది సేవా సంఘం ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి టి.హరిబాబు, పౌర సమాజ నాయకులు గుమ్మళ్ల నరసింహారావు, డిబిఆర్ సి ఏరియా కోఆర్డినేటర్లు గుంటూరు నాగమణి, గుత్తి కోటేశ్వరరావు, తప్పెట దేవిడ్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డికి సత్కారం

శివారెడ్డిని సత్కరిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఖోఖో ప్రపంచ కప్ సాధించటంలో కీలకపాత్ర పోషించిన జిల్లాకు చెందిన ఖోఖో క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డిని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఘనంగా సత్కరించారు. ఖోఖో క్రీడను అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచానికి పరిచయం చేసి, మొదటిసారిగా ఖో-ఖో ప్రపంచకప్‌లో 20 దేశాలు పోటీ పడ్డాయి ఫైనల్ మ్యాచ్ నేపాల్, ఇండియా తలపడగా దేశ క్రీడాకారులు అద్భుత నైపుణ్యంతో ప్రపంచ కప్ సొంతమైంది. 195 దేశాలలో ఇండియా కీర్తిప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప చేసిన క్రీడాకారుడు ముండ్లమూరు మండల ఈదర నివాసి పోతిరెడ్డి శివారెడ్డి. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఖో-ఖో క్రీడాకారులు శివారెడ్డిని ఘనంగా సత్కరించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ .మారుమూల ప్రాంతంలో జన్మించి భారత ఆణిముత్యంగా శివారెడ్డి నిలిచారని అభివర్ణించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో శివారెడ్డి గురువు మేకల సీతారామిరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబరు కపురం శ్రీనివాసరెడ్డి, డిఎస్ఇఒ రాజరాజేశ్వరి,ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుర్రా భాస్కరావు, ఎస్‌కె సాధిక్, మెలిక అంకమరావు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం

ఎస్పీ తుషార్‌డూడి

ఓ లాడ్జీలో తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాల నిర్వాహకులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు. వాటిలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలు, రెస్టారెంట్‌లను జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బసచేస్తున్న వారి సమాచారం తెలుసుకున్నారు వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైనా ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హోటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్స్ లలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందుపరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వచ్చిపోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్నా అలాంటి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అసాంఘిక కార్యాలపాలను, నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచూ సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరురుతున్నా, జరిగే అవకాశం వున్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

పనిచేయని ఈవీఎంల తరలింపు

పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

పార్టీల నేతల సమక్షంలో ఈవీఎంలు తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక మామిడిపాలెంలోని గోదాములో ఉన్న గత ఎన్నికలలో పనిచేయని వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను మంగళవారం బెంగళూరులోని బెల్ కంపెనీకి అధికారులు పంపించారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఈ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబందించిన వివి ప్యాట్స్ 35, బ్యాలెట్ యూనిట్స్ 16, కంట్రోల్ యూనిట్స్ 10 కలిపి మొత్తం 61 యూనిట్లను భెల్ కంపెనీకి పంపించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కోనేటి వెంకటరావు (టిడిపి), గుర్రం సత్య నారాయణ, దండే శ్రీను (బిజెపి), దామరాజు క్రాంతికుమార్ (వైసిపి), షేక్ రసూల్ (కాంగ్రెస్), టి.వెంకటస్వామి(బిఎస్‌పి), ఇతర అధికారులు పాల్గొన్నారు.

15లోపు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి

- ఫారం పాండ్స్, షిప్ పాండ్స్ వేగవంతానికి చర్యలు
- డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ ఆదేశం

మాట్లాడుతున్న పీడీ జోసఫ్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటిలోని వ్యర్థ నీటిని భూమిలోకి ఇంకింపజేయటానికి ఉద్దేశించిన ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్లను ఆదేశించారు. స్థానిక డ్వామా కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారం పాండ్స్, షిఫ్ పాండ్స్, ఉపాధి హామీ పనులపై ఆయన ఇంజినీరింగ్ కన్సల్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణంతో ఇళ్లలోని వ్యర్థపు నీరు భూమిలో ఇంకిపోవటంతో పాటు భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఈ ఇంకుడు గుంతలు నిర్మాణానికి నిర్దేశించిన లక్ష్యాలను ఈనెల 15 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులకు ఉపయోగ పడే ఫారం పాండ్స్, షిప్ పాండ్స్ అంచనాలు తయారు చేసి డ్వామా కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఫారం పాండ్స్, షిప్ పాండ్స్‌కు నిర్మాణానికి కలెక్టర్ నుంచి పరిపాలన ఆమోదం తీసుకుని పనులు ప్రారంభిస్తామన్నారు. మార్చి నుంచి ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం కావటంతో గుర్తించిన పనులను వెంటనే చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మండలాలలో ఎవరూ ఉపాధి పనులు కల్పించటం లేదని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో ఏపిడి సుబ్బారావు, జిల్లాలోని ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు పాల్గొన్నారు.